మార్కెట్లో దొరుకుతుంది.యుట్యూబ్‌వీడియోస్ ఇంటర్‌నెట్ ద్వారా చూడడానికి  అడోబ్ ఫ్లాష్ ప్లేయర్ కంప్యూటర్‌లోఇన్‌స్టాల్ అయి ఉండాలి.లేదా గూగుల్ క్రోమ్ బ్రౌజర్ లేటెస్ట్ వర్షన్ ఇన్‌స్టాల్ చేసుకుంటే ఇన్‌బిల్ట్‌గా ఫ్లాష్ ప్లేయర్  ప్లగ్ ఇన్ HTML5గా ఉంటుంది.
యుట్యూబ్‌లో వీడియోస్ అప్‌లోడ్ చేయాలంటేఈ ఫార్మేట్స్‌లో వీడియోస్ ఉండాలి..AVI, .MKV, .MOV, .MP4, DivX, .FLV, MPEG-4, MPEG,VOB,WMV, ogg, .ogv. సాధారణంగా ఎక్కువమంది .FLV, MPEG-4 పార్మాట్‌లోవీడియోస్ అప్‌లోడ్ చేస్తారు. అలాగే మొబైల్స్ నుండి అప్‌లోడ్ చేయడానికి 3G ఫార్మాట్‌ను వాడుతుంటారు.

అలాగే మీ వీడియోస్ హై క్వాలిటి రిసల్యూషన్‌తో కనపడాలంటే ఈ దిగువ రిజల్యూషన్ ఉండాల్సిందే. ఫుల్ హె.చ్.డి.(హై డెఫినేషన్ వీడియో)Size: 1920x720 px (Full HD/High Definition)
అలాగే నార్మల్ హెచ్.డి.సైజ్ 1280x720 px (720p HD ) తో మీ వీడియో రిజల్యూషన్ ఉండే , ఆ వీడియోస్‌ను యుట్యూబ్‌లో ప్లే చేసేవారికి కూడా ఒక మంచి హై రిజల్యూషన్ హెచ్.డి.వీడియో చూసిన అనుభూతి మిగులుతుంది. కాని పైరెండు హెచ్.డి.వీడియో రిజల్యూషన్స్‌తో అప్‌లోడ్ చేసారంటే ఒక్కో వీడియో దాని టైం డ్యూరేషన్ మీద ఆదారపడి , అధిక పరిమాణం గల మెమరి స్పేస్‌తీసుకుంటుంది. అప్‌లోడ్ అయ్యేప్పుడుకూడా లేట్ గా అప్‌లోడ్ అవుతుంది.ఒక నార్మల్ 5 నిమిషాల వీడియో .FLV, MPEG-4 పార్మాట్‌లో  సగటున 10 ఎం.బి.(మెగాబైట్స్) తీసుకుంటే , అదే 5 నిమిషాల హెడ్.వీడియో 300 ఎం.బి.మెమరి వరకు ఉంటుంది.దాంతో అప్‌లోడ్ కూడా లేట్‌గా అవుతుంది. ప్రస్తుత గూగుల్ సి.ఇ.వొ.“Sunder Pichai ”అద్వర్యంలో ఇంటర్‌నెట్ రిలేటెడ్ అన్ని ప్రొడక్ట్స్‌ల్లో గూగుల్ నానాటికి విస్తరిస్తుంది.

Copyright © www.ramthamedia.in